# చదవకురా చెడేవు

రాము మంచి బాలుడు. పెందలకడనే నిద్రలేచును. పండ్లు శుభ్రముగా తోముకొనును (ఆ ఊళ్ళో ఎవరూ పళ్ళు తోముకోరు రామూ ఒక్కడే తోముకుంటాడు)

అలాంటి రాము చిన్నప్పటి నుండీ పల్లెటూర్లోనే చదువుకుని అక్కడ పదో తరగతి పాసయ్యాడు. మరి వాళ్ళ ఊళ్ళో కాలేజీ లేదు కాబట్టి అతని తల్లిదండ్రులు రాముని పట్నంలో కాలేజీలో చేర్పించారు. అక్కడే హాస్టలులో ఉండి చదువుకోసాగాడు రాము.

రోజులు గిర్రున తిరిగి పోతున్నాయ్.... ఇట్టే తొమ్మిది నెలలు గడిచిపోయాయ్. ఇంకోవారం రోజుల్లో పబ్లిక్ పరీక్షలు ఉన్నాయ్.

కానీ పరీక్షలకి అందరూ చదవడమో లేదా ఇతర విధాలుగా ప్రిపేరవడమో ఎక్కడా కనిపించలేదు రాముకి. అలా ఏమీ పట్టనట్టు విద్యార్థులు ఎందుకున్నారో రాముకి అర్థం కాలేదు.

మరి రాము మంచి బాలుడు కదా.... అందుకే అర్థం కాలేదు. పోనీలే.... ఎవరెలాపోతేనేం అని రాము ఆ రోజు రాత్రి పుస్తకం తీసి చదవసాగాడు.

"ఏం చదువుతున్నావు?.... డిటెక్టివ్ నవలా ?...." అన్నాడు రూమ్మేటు సోము రాము దగ్గరికి వస్తూ.

"ఉహు...." తల అడ్డంగా ఊపాడు రాము.

"సెక్సు నవలా ?...." అన్నాడు కుతూహలంగా సోము.

"ఊహూ...."

"సెక్సునవలా కాక డిటెక్టివ్ నవలాకాక మరి నువ్వేం చదువుతునట్టో !...." అన్నాడు ఆశ్చర్యంగా.

"పరీక్షలు దగ్గరికొచ్చాయ్‌గా.... అందుకే క్లాసు పుస్తకాలు చదువుతున్నా...."


సోము మంచం మీది దుప్పటి గబుక్కున లాగేసి మొహం మీ
కప్పేసుక్కుని పకపక నవ్వాడు.

అలా దుప్పట్లో నవ్వుకుని నవ్వుఆగాక దుప్పటి తీశాడు.

"చెప్పు.... మాట్లాడవేం?.... పరీక్షలు దగ్గరికొచ్చాయ్ కాబ
చదువుతున్నా.... చదవకూడాదా ?...." నిలదీశాడు రాము.

"అబ్బే.... ఎందుకు చదవ కూడదూ ?.... చదువుకో నాయనా..
బుద్ధిగా చదువుకో ...." అలా అంటూ సోము గదిలోంచి రివ్వున బం
టికి పరిగెత్తాడు.

రాము మళ్ళీ పుస్తకంలో తల దూర్చేశాడు. ఓ పదినిముషా




గడిచేసరికి తన చుట్టూ కలకలం వినబడేసరికి రాము తలెత్తి చూశాడు
తన చుట్టూ హాస్టలు విద్యార్థులు మూగి వింతగా చూడటం గమనించా
రాము. కొందరు ముసి ముసి నవ్వులు నవ్వుతున్నారు.

"ఏంటి.... ఏంటిదంతా ?.... ఇంతమంది ఎందుకు మూగారు న
చుట్టూ ?...." కంగారుగా అడిగాడు.

"మేమేనన్నమాటేంటి.... అంటు చూడు .... అన్నాడు సోము...

రాము తల తిప్పి సోము చూపించిన దిక్కుకి చూశాడు. గది కిటికీ చువ్వల్లోంచి, గది గుమ్మంలోంచి ఇంకా చాలామంది తొంగి చూస్తున్నారు. వాళ్ళనెప్పుడూ చూసినట్టు గుర్తులేదు రాముకి.

"వాళ్ళెవరు ?...." ఆశ్చర్యంగా అడిగాడు రాము.

"మన పక్క కాలేజీ వాళ్ళు.... నిన్ను చూడ్డానికి వచ్చారు...." అన్నాడు సోము నవ్వాపుకుంటూ.

"ఎందుకూ ?...." రాము అమాయకంగా అడిగేసరికి సోము ఇక నవ్వాపుకోలేక దుప్పటి మొహంమీద కప్పుకున్నాడు.

"ఎందుకని అడుగుతావేం?.... నువ్వు క్లాసు పుస్తకాలు చదువుకున్నావుగా ?...." ఒక అబ్బాయి అన్నాడు.

"మరి పరీక్షలు కదా ?...." అన్నాడు రాము.

సోము తట్టుకోలేక దుప్పట్లో గిలగిలాడి పోయాడు.

రాము బిక్కమొహం వేశాడు.

నవ్వటం ఆగాక సోము దుప్పటి ముఖం మీది నుండి తీసేసి "నువ్వే ఊరునుండి వచ్చావ్ ?" అని అడిగాడు.

"ఎలకలపర్రు. ఏం ?" అన్నాడు రాము.

"అక్కడకూడా ఇలానే చదివేవాడివా ?...."

సోము అడిగిన ప్రశ్నకి అక్కడున్న అందరూ ఘొల్లున నవ్వారు. రాము బిక్కమొహం వేశాడు. రాము మొహం చూసిన సోముకి నవ్వాగలేదు.

వెంటనే దుప్పటి కప్పుకుని పకపక నవ్వాడు. రాము ఉడుక్కున్నాడు.

"మాట్లాడితే అలా దుప్పటి కప్పుకుని నవ్వుతావేం ?...." ఆక్రోశంగా అన్నాడు రాము.

"ఎందుకలా దుప్పటి కప్పుకుంటాడో నువ్వే చూడు...." అంటూ ఒక అబ్బాయి సోము ముఖం మీది నుండి దుప్పటి లాగేశాడు.

అంతే.... అక్కడున్న విద్యార్థుల్లో కాస్త బలహీనమైన గుండె గలవాళ్ళు నలుగురైదుగురు మూర్ఛపోయారు ఆ పళ్ళవరసా.... ఆ నవ్వు అందమూ చూసి.

అలా పడిపోయిన వాళ్ళ ముఖం మీద నీళ్ళు చల్లి లేపారు.

"పదండ్రా ... ఇలాంటి వాడితో మనకేంటి ?...." అని వెళ్ళిపోయారు అందరూ.

"అసలు పరీక్షలొస్తే చదవకుండా మీరేం చేస్తారు ?...." అని సోముని అడిగాడు రాము.

"ఉహూ.... నేను చెప్పను — నువ్వే చూస్తావుగా" అన్నాడు సోము ముఖం మీదికి దుప్పటి లాక్కుంటూ.

ఆ రాత్రి అంతా రాము ఆలోచించాడు. అతనికి అర్ధ రాత్రి అయ్యే సరికి తట్టింది వాళ్ళెందుకు అట్టానవ్వేరో....

చదవరు అంటే ఇంకేంటి !.... కాపీ కొడ్తారన్నమాట !!!... హూషారుగా ఒక అయిదు నిమిషాలు ఈలేసి అనక పడుకున్నారు.

ఆ మర్నాడు టెక్స్టు పుస్తకాలు దగ్గర పెట్టుకుని చిన్నచిన్నస్లిప్పులు రాసుకోసాగాడు రాము.

అంతలో సోము అక్కడికి వచ్చాడు.

"మళ్ళీ ఏం చేస్తున్నావ్ ?" నవ్వుని బిగబట్టుకుంటూ అడిగాడు

"కాపీలు రాస్తున్నా.... మీరు కూడా చేసేది ఇదే కదా? ..." అన్నాడు రాము గర్వంగా.

సోము మంచంమీదికి ఒక్క గెంతుగెంతి తలగడలో ముఖం దాచుకుని గిలగిలలాడి పోతూ నవ్వాడు, కాస్సేపలా నవ్వాక తలగడలోంచి మొహం తీసాడు, అతని మొహం కందగడ్డలా ఎర్రగా అయింది.

"ఏంటి బాబూ నన్నింతగా ఇబ్బంది పెడ్తున్నావ్?...." అన్నాడు
యాసపడ్తూ సోము.

"అయితే మీరు కాయితం ముక్కలు దాచుకుంటూకాపీ కొట్టకుండా
కంగా టెక్స్టుబుక్సు, గైడ్లు పెట్టుకునే కాపీ కొడ్తారా?...." అయో
యంగా అడిగాడు రాము....

"కాపీ కొడ్తాం గానీ....ఇంకా చాలా చేస్తాం...."

"ఇంకా చాలా అంటే ఏం చేస్తారు?"

"ఉహూ....సస్పెన్స్....నువ్వే చూస్తావ్‌గా" అని వెళ్ళిపోయాడు
ము.

రాము ఆ రోజు రాత్రి కూడా చాలా ఆలోచించాడు. తెల తెల
రుతుండగా ఆలోచన తట్టింది....సోము అలా ఎందుకు నవ్వాడో అర్థం
యినట్టు అనిపించి రాముకి.

ఆ మర్నాడు చార్మినార్‌లో పేవ్‌మెంట్ మీద చాకులమ్మే
స్తాన్ సాహెబ్ దగ్గరికి వెళ్ళాడు రాము.

"హేందీ బేటా....హేం కావాలి?" అన్నాడు మస్తాన్ సాహెబ్.

"ఓ మంచి చాకో—బాకో ఇవ్వు మస్తాన్ సాహెబ్...."అన్నాడు
ము శీవిగా.

"చూడబోతే స్టూడెంట్ కుర్రాళ్ళా ఉండావ్....చాకు దేన్కి
టా?" పరీక్షల్ వస్తున్నాయ్. హందోక్కసమా?" అన్నాడు.

రాము అవునన్నట్టు తల వూపాడు.

మస్తాన్ సాహెబ్ వెంటనే తన గళ్ళ లుంగీ ఎత్తి మోహం
ప్పుకుని గిలగిల్లాడి పోతూ నవ్వాడు. ఓ నిముషం పాటు అలా నవ్విన
రువాత లుంగీదించాడు.

"నువ్వు మా సోములాగనే నవ్వుతున్నావే...." ఆశ్చర్య
యాడు రాము.

"హర్రే....సోమూ బేటా నాకి షాగిర్ద్ బేటా....అంటే నాది
ష్యుడు హన్నమాట. ఏడు పబ్లిక్ పరీక్షల నుండి నాది దగ్గర చాకుల్
కుల్ కొనేవాడు."

"మరి ఇప్పుడు నేను చాకు అమ్మమంటే అలా నవ్వుతావేం?...." విసుక్కున్నాడు రాము.

"హఁరె బేటా....అది హప్పటి జమానా.... ఇప్పుడు జమానా మరి పోయింది....ఇప్పుడంతా నాటుబాంబుల్ ఉపయోగిస్తున్నార్....చాకుల్ బాకుల్ ఎవ్వడూ కొనడంలేదు. హంద్కే చాకుల్ దందా బంద్‌చేసి బాకుల్ దందా షురూచేసినా.... మతకలహాలప్పుడు బాంబుల్....పరీక్షలప్పుడు బాంబుల్.... దొమ్మీలప్పుడు బాంబుల్....హమేషా బాంబుల్ ఇస్తేమాల్ చేస్తున్నార్ బిడ్డా...." అన్నాడు మస్తాన్ సాహెబ్ పిల్లిగడ్డాన్ని నిమురుకుంటూ.

పట్నంలో నాగరికత ఎంత ముందుకి పోయిందో అనుకుంటూ ముక్కున వేలేసుక్కున్నాడు రాము. సోము అలా ఎందుకు నవ్వాడో అర్థం అయ్యింది రాముకి.

మస్తాన్ సాహెబ్ దగ్గర అరడజను నాటు బాంబులు కొనుక్కుని హాస్టలుకెళ్ళాడు రాము.

ఊ....పర్లేదే దారిలో పడుస్తావ్...." అని రాముని మెచ్చుకున్నాడు సోము బాంబుల వంక చూస్తూ.

పరీక్షలు వచ్చేశాయి. ఆ మర్నాటి నుండే పరీక్షలు మొదలు.

"పద అలా సెంటర్ దాకా వెళ్దాం...." అన్నాడు సోము రాముతో.

ఇద్దరూ అబిడ్స్ సెంటర్‌కి వెళ్ళారు.

ఆ సెంటర్‌లో రేసుల పుస్తకాలు కొందరు కుఱ్ఱాళ్ళు అమ్ముతున్నారు. సోము అటువైపు అడుగులు వేశాడు.

"రేసుల పుస్తకాలు మనకెందుకూ?...." అన్నాడు రాము సోముని అనుసరిస్తూ.

"వాళ్ళు రేపు మనకి ఎగ్జామ్స్ హాల్లో ఇచ్చే పరీక్ష పేపర్లుకూడా అమ్ముతారు...." అన్నాడు సోము. రాము ఆశ్చర్యపోయాడు.

రాము, సోము, పరీక్ష క్వెశ్చన్ పేపర్లు కొన్నారు. ఒక్క సైన్సు పేపరు దొరకలేదు వాళ్ళదగ్గర. కాస్త ముందుకు పోయిన తరువాత ఒక

కిళ్ళీ కొట్లో అడిగితే వాడి దగ్గర సైన్సు పేపరు దొరికింది. కిళ్ళీకొట్లో కూడా పరీక్ష క్వెశ్చన్ పేపర్లు దొరుకుతాయా అనుకుంటూ రాము ఆశ్చర్య పోయాడు.

ఆ రాత్రి క్వెశ్చన్ పేపర్లు దగ్గర పెట్టుకుని వాటికి ఆన్సర్స్ గైడ్లలో మార్క్ చేసుకుని మర్నాడు పరీక్షహాల్‌కి వెళ్ళి టేబుల్ మీద నాటుబాంబులు పెట్టుకుని గైడు చూసి పరీక్ష రాశాడు.

అన్ని పరీక్షలూ అలానే వ్రాశారు.

కొన్ని రోజులకి రిజల్ట్సు వచ్చాయ్....కాపీ కొట్టినా ఏ ప్రశ్నకి ఏ జవాబు ఎంతదాకా కాపీకొట్టాలో విద్యార్థులకి తెలియని కారణంగా చాలా ఫేలయ్యారు. ఆ ఫేలయిన విద్యార్థులలో రాము, సోము అప్పటి ముఖ్య మంత్రిగారి అమ్మాయికూడా ఉంది.

విద్యార్థులు మార్కులు కలపాలని సమ్మె చేశారు. బస్సులమీద, రైళ్ళమీదా ప్రభుత్వ కార్యాలయాలమీద నాటుబాంబులు విసిరినారు.

ప్రతి సబ్జెక్టులో అయిదు మార్కులు కలపాలని ప్రభుత్వం నిర్ణ యించింది. అలా కలిపినా ముఖ్యమంత్రిగారి అమ్మాయి పాసవలేదు.... అలాగే చాలామంది పాసవలేదు. ఆ చాలామంది ఆందోళన కొనసాగిం చారు. అప్పుడు ప్రతి సబ్జెక్టుకి పదిమార్కులు కలపాలని నిర్ణయం తీసు కుంది. దాంతో ముఖ్యమంత్రిగారి అమ్మాయి, ఆ అమ్మాయితో బాటు దాదాపుచాలమటుకు విద్యార్థులు పాసయిపోయారు విద్యార్థులు తమఆందో ళన జయప్రదం అయ్యిందని విర్రవీగారుగానీ తమతోబాటు ముఖ్యమంత్రి కూతురు ఉండడమే తమ విజయానికి కారణం అని వాళ్ళకి తెలీదు.

అన్ని మార్కులు కలిపినా సోము పాసవ్వలేదు. కానీ రాము పాసయ్యాడు మరి రాము మంచిబాలుడుకదా!